RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in




సంపుటి -13 సంచిక - 480 | 29 సెప్టెంబర్ మంగళవారం 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

# ఇప్పుడు గుజరాత్ వర్సెస్ దేశం



## : రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సంచలన ఆరోపణలు చేశారు. ప్రస్తుతం దేశంలో ఉత్తర, దక్షిణ భారత్ మధ్య కాకుండా, 'గుజరాత్ వర్సెస్ దేశం' అన్నట్లుగా పరిస్థితులు నెలకొన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. అసోంకు చెందిన 'ప్రతిదిన్' దినపత్రిక "భారత్ తదుపరి అధ్యాయం" అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏమాత్రం సహకరించడం లేదని ఆరోపించారు.

రాష్ట్రానికి అత్యంత కీలకమైన రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) టెండర్లకు కేంద్రం ఉద్దేశపూర్వకంగానే అనుమతులు నిలిపివేసిందని మండిపడ్డారు. దేశం నిధులను గుజరాత్‌కు మాత్రమే తరలిస్తున్నారని, అందుకే ఇది గుజరాత్ వర్సెస్ దేశం అనే పోరాటంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) పేరుతో కేంద్ర ప్రభుత్వం పెద్ద కుట్రకు పాల్పడుతోందని రేవంత్ ఆరోపించారు. ఈ ప్రక్రియ ద్వారా పేదలు, ప్రతిపక్ష మద్దతుదారుల ఓట్లను తొలగిస్తున్నారని, ఇప్పటికే దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను తొలగించారని, భవిష్యత్తులో మరిన్ని ఓట్లు తొలగించే ప్రణాళికతో ఉన్నారని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్ గో బ్యాక్' ఉద్యమం రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్‌ను కేంద్రం తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని దుయ్యబట్టారు.

**రెండుసార్లు కాంగ్రెస్ అభ్యర్థులపై గెలిచా**

తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్న రేవంత్ రెడ్డి, ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై రెండుసార్లు గెలిచానని, అయితే నాటి ప్రభుత్వంతో పోరాడేందుకు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీలో చేరానని తెలిపారు. 2014 తర్వాత తెలంగాణలో పోరాటం ప్రధానంగా కేసీఆర్‌కు, తనకు మధ్యనే జరిగిందని, తాను అసెంబ్లీలో కంటే జైలులోనే ఎక్కువ సమయం గడపాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. 2017లో రాహుల్ గాంధీని కలిసిన తర్వాత కాంగ్రెస్‌లో చేరానని, ఆయనే తన నాయకుడని నిర్ణయించుకున్నానని చెప్పారు. రాహుల్ గాంధీకి వ్యక్తిగత ఎజెండా లేదని, ఆయన దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తారని కొనియాడారు. తెలంగాణ రాజకీయాల్లో బీజేపీకి పెద్దగా ప్రాధాన్యం లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్‌దే ఏకపక్ష ఆధిపత్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## రేవంత్‌పై బండి సంజయ్ ఫైర్..

# దేవుళ్లను కూడా విభజిస్తారా?



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దేవుళ్లను కూడా విభజించే నీచమైన ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. రాముడు, శివుడి మధ్య రాజకీయ విభజన రేఖలు గీస్తూ, ఉత్తర, దక్షిణ భారత దేవుళ్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో దుయ్యబట్టారు. "కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు దేవుళ్ల మధ్య కూడా విభేదాలు సృష్టిస్తూ కొత్త హాలాహలాన్ని తయారు చేస్తోంది" అని బండి సంజయ్ విమర్శించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ, దక్షిణ అయోధ్యగా పిలవబడే భద్రాచలం ఉన్న తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డికి ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు. "మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న మహబూబ్‌నగర్‌లోనే హరిహర క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన మన్యంకొండ ఉంది. శివుడు, విష్ణువుల ఐక్యతకు ప్రతీక అయిన ఆ క్షేత్రం గురించి మీకు తెలియదా?" అని నిలదీశారు. ప్రధాని నరేంద్ర మోదీ కాశీ విశ్వనాథుడైన శివుడికి ప్రాతినిధ్యం వహిస్తున్నారని, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న మొట్టమొదటి ప్రధాని కూడా ఆయనేనని బండి సంజయ్ గుర్తుచేశారు. "ఎన్నికల సమయంలో దేవుళ్లపై ప్రమాణాలు చేసి ఓట్లు అడిగిన మీరు, ఇప్పుడు అదే ప్రజలను విభజించడానికి దేవుళ్లకు కులం, ప్రాంతం అంటగడుతున్నారు. శివుడి హృదయంలో విష్ణువు, విష్ణువు హృదయంలో శివుడు ఉంటారనేదే సనాతన ధర్మం" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ విభజన రాజకీయాలను హిందువులు గమనించాలని, బీజేపీ నేతలు 'హర్ హర్ మహాదేవ్' అనరని చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని, ప్రధాని మోదీ స్వయంగా ఆ నినాదం చేస్తారని స్పష్టం చేశారు.

# టీజీపీఎస్సీ కీలక ప్రకటన..

## పలు ఉద్యోగ పరీక్షల షెడ్యూల్ విడుదల



తెలంగాణలోని నిరుద్యోగులకు కీలక సమాచారం. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) పరీక్షల షెడ్యూల్‌ను సోమవారం విడుదల చేసింది. ఈ పరీక్షలన్నీ కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహించనున్నట్లు కమిషన్ స్పష్టం చేసింది. లక్షలాది మంది అభ్యర్థులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పలు కీలక పోస్టులకు సంబంధించిన పరీక్షల తేదీలను టీజీపీఎస్సీ ప్రకటించింది. విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) పరిధిలోని అసిస్టెంట్ సైంటిస్ట్ పోస్టులకు అక్టోబర్ 24న, అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టులకు అక్టోబర్ 26న పరీక్షలు నిర్వహించనున్నారు. అదేవిధంగా, ఆర్ అండ్ బీ శాఖలోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) పోస్టులకు నవంబర్ 6, 7 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. పాఠశాల విద్యాశాఖకు చెందిన డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ (డీఈవో), గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్-1 పోస్టుల భర్తీకి నవంబర్ 12, 13 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయని టీజీపీఎస్సీ వెల్లడించింది. ఈ షెడ్యూల్ విడుదలవడంతో అభ్యర్థులు తమ ప్రిపరేషన్‌ను వేగవంతం చేసేందుకు సిద్ధమవుతున్నారు. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు సూచించారు.

# తెలంగాణ స్థానికతపై సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత



తెలంగాణలో స్థానికత (లోకల్ స్టేటస్) అర్హత సాధించడానికి నాలుగేళ్ల నిరంతర విద్యాభ్యాస నిబంధన తప్పనిసరి అని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. ఈ నిబంధన ఏకపక్షంగా ఉందంటూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ, రాష్ట్రపతి ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. జెల్లా అంకిత అనే విద్యార్థిని దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ పి.ఎస్. నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. అర్హత పరీక్షకు ముందు వరుసగా నాలుగేళ్ల పాటు తెలంగాణలో విద్యాభ్యాసం చేసి ఉండాలన్న నిబంధనను పిటిషనర్ సవాల్ చేశారు. అయితే, ఈ వాదనను తోసిపుచ్చిన ధర్మాసనం, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సంబంధిత జీవోను సమర్థించింది. ఎంబీబీఎస్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు స్థానిక రిజర్వేషన్ పొందాలంటే, విద్యార్థి క్వాలిఫైయింగ్ పరీక్షకు ముందు కనీసం నాలుగేళ్ల పాటు తెలంగాణలోనే చదివి ఉండాలని ధర్మాసనం స్పష్టం చేసింది. గతంలో జస్టిస్ బి.ఆర్. గవాయ్ ధర్మాసనం వెలువరించిన తీర్పును ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ, దానిని న్యాయస్థానం పునరుద్ఘాటించింది. ఈ తీర్పుతో తెలంగాణలో స్థానికతకు సంబంధించిన నిబంధనలపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడినట్లయింది. నాలుగేళ్ల నిరంతర విద్యాభ్యాసం అనే నిబంధన చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతుందని, దీనిని కచ్చితంగా పాటించాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## ఖైరతాబాద్ ఉపఎన్నిక ఫలితం

# మామూలుగా ఉండదు

**: దానం నాగేందర్**



ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్, నియోజకవర్గంలో జరగబోయే ఉపఎన్నికపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలో వచ్చే తీర్పు నిర్ణయాత్మకంగా ఉంటుందని ఆయన జోస్యం చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ నెక్లెస్ రోడ్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా దానం నాగేందర్, బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని బీజేపీ 'ఓట్ల దొంగతనం' చేస్తోందని, లోక్‌సభ ఎన్నికల్లో ఇదే జరిగిందని విమర్శించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ఖైరతాబాద్ సీటు ఫలితాన్ని ఏమాత్రం ప్రభావితం చేయలేదని ఆయన స్పష్టం చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని దానం డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ జరపాలని కోరారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద దానం నాగేందర్‌పై అనర్హత వేటును సుప్రీంకోర్టు సమర్థించడంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. ఈ ఉపఎన్నికలో పోటీకి తాను సిద్ధంగా ఉన్నట్లు ఆయన ఇప్పటికే ప్రకటించారు.

# 'తాయ్ మామన్' పథకానికి శ్రీకారం..

## మేనమామలా మారిన సీఎం విజయ్



తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నేడు మధురైలో 'తాయ్ మామన్' గోల్డ్ రింగ్ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించిన శిశువులకు ఒక గ్రాము బంగారు ఉంగరాన్ని అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. మధురైలోని ప్రభుత్వ రాజాజీ ఆసుపత్రిలో జరిగిన ఈ కార్యక్రమం ద్వారా సీఎం విజయ్ ఈ బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టారు.

బిస్కెట్ కలర్ చొక్కా, పంచె ధరించిన సీఎం విజయ్, వేదికపై ముగ్గురు శిశువులకు స్వయంగా బంగారు ఉంగరాలు తొడిగి పథకాన్ని ప్రారంభించారు. తల్లులను ఆప్యాయంగా కుర్చీల్లో కూర్చోబెట్టి, పక్కనే ఉండి చిన్నారుల వేళ్లకు జాగ్రత్తగా ఉంగరాలు తొడిగారు. అనంతరం ఆయన వేదిక దిగి కింద కూర్చున్న మరో 12 మంది తల్లులు, వారి శిశువుల వద్దకు వెళ్లారు. అక్కడ చిన్నారులను చేతుల్లోకి తీసుకుని, వారి తల్లిదండ్రులతో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలకు పేరు పెట్టాలని సీఎం విజయ్‌ను కోరారు. వారి అభ్యర్థనను మన్నించిన ఆయన, చిన్నారులను ఎత్తుకుని సంప్రదాయబద్ధంగా మూడుసార్లు పేరును ఉచ్ఛరించి నామకరణం చేశారు. ఈ భావోద్వేగపూరిత క్షణాల్లో అక్కడున్న వారంతా హర్షం వ్యక్తం చేశారు. అనంతరం తల్లులతో సెల్ఫీలు దిగి, కరచాలనం చేసి వారిని ఉత్సాహపరిచారు. ఆ తర్వాత ఆసుపత్రిలోని ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ వార్డును సందర్శించి, అక్కడ మరో 10 మంది శిశువులకు బంగారు ఉంగరాలు అందించారు. వైద్యుల సమక్షంలో చిన్నారులతో, వారి తల్లిదండ్రులతో సరదాగా గడిపారు. అంతకుముందు ఉదయం 11 గంటలకు చెన్నై నుంచి మధురై విమానాశ్రయానికి చేరుకున్న సీఎం విజయ్‌కు పార్టీ కార్యకర్తలు, అభిమానులు వందలాదిగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. ఆయన కాన్వాయ్ ఆసుపత్రికి వెళ్లే దారి పొడవునా ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలు నిలబడి పూలవర్షం కురిపించారు. రాజాజీ ఆసుపత్రి వద్ద వాహనం దిగి, జనసందోహం మధ్య నడుచుకుంటూనే వేదిక వద్దకు చేరుకున్నారు. దారిలో ఆసుపత్రి సిబ్బంది, ప్రజలకు అభివాదం చేస్తూ, పలుచోట్ల ఆగి వారితో ఫొటోలు దిగారు. సీఎం రాకతో ఆసుపత్రి పరిసరాలు జనసంద్రంగా మారాయి.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# కాళోజి కళాక్షేత్రంలో "కాకతీయ కళావైభవం"

## - సనాతన హైందవ ధర్మానికి సజీవ సాక్షాలు నాటి దేవాలయాలు

## - శిలా సంపదలలో దక్షిణ భారతదేశమే ప్రపంచంలో గొప్పది

## - ప్రతిష్టాత్మక ఏర్పాట్లతో సెప్టెంబర్ 27న అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవాలు

## -- విశ్వ కళావిరాట్ డా. శాంతి కృష్ణ ఆచార్య



**హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ**

తెలంగాణ రాష్ట్ర జానపద చరిత్రకు బతుకమ్మ తల్లి మహాబృందం ద్వారా మొట్ట మొదటి సారిగా ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించి తెలంగాణ రాష్ట్ర జానపద చరిత్రకు ప్రత్యేక వన్నెతో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకొచ్చిన "శ్రీ శాంతి క్రిష్ణ సేవా సమితి" వరంగల్ జిల్లాలోని పర్వతగిరి మండలం బతుకమ్మ తల్లి జన్మస్థలమైన చౌటపల్లి గ్రామంలో 1985 సం.లో స్థాపించబడింది, ఆనాటి నుండి నేటి వరకు మనదేశంలోని అనేక రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా అమెరికా, కెనడా, బ్రిటన్, ఆస్ట్రేలియా, సౌత్ ఆఫ్రికా లాంటి 54 దేశాలలో ఆధ్యాత్మిక ఉపన్యాసాలతో పాటు మన సంస్కృతీ, సాంప్రదాయాలపై సాంస్కృతిక ప్రదర్శణలను ప్రదర్శిస్తూ.... ప్రపంచంలోనే అత్యధికముగా అంతర్జాతీయ స్థాయి కళా మహోత్సవాలను (1,122 ) నిర్వహించి మన తెలుగు వారి నిండైన సంస్కృతినీ, భరత జాతి కీర్తిని విశ్వవ్యాప్తం గావిస్తూ.. ఈ నెల 27న హనుమకొండ లోని కాలోజీ కళాక్షేత్రంలో "కాకతీయ కళావైభవం" పేర మహోత్సవాలను ప్రతిష్టాత్మకమైన ఏర్పాట్లతో నిర్వహించనున్నట్లు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సహస్ర మహోత్సవ సామ్రాట్, ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, విశ్వ కళావిరాట్ డా శాంతి కృష్ణ ఆచార్య తెలియజేశారు.

సూర్య సౌర నక్షత్ర కుటుంబంలోని ఏకైక స్త్రీ గ్రహమే మనం నివసించే భూమి, స్త్రీ అనగా క్షేత్రము పురుషుడు అనగా బీజం. ఈ పృధ్వి పై ఎన్నెన్నో దేశాలు ఉన్నప్పటికీ భారతదేశానికి అందున దక్షిణ భారతావనికి అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. అందులో అత్యంత ముఖ్యమైనది శిలాసంపద, ప్రపంచంలోనే అత్యంత ప్రభావితమైన నల్లసరం శిలా గనులు వరంగల్ జిల్లా బతుకమ్మ తల్లి జన్మస్థలం అయిన చౌటపల్లి లో ఉన్నాయి ఇక్కడ లభించిన నల్లసరం శిలలు ప్రపంచంలోనే అత్యధిక జెడ్ బ్లాక్ కేటగిరి. ఈ శిలలను కటింగ్ చేయాలంటే జపాన్లో మాత్రమే ఆ టెక్నాలజీ ఉంది అలాంటి శిలలను సైతం శిల్పాలుగా మలిచి అనేక రూపాలను తీర్చిదిద్దిన ఖఎ ఘనమైన చరిత్ర నాటి విశ్వకర్మలది, కాకతీయ సామ్రాజ్యంలో వెలిసిన అనేక దేవాలయాలను నిర్మించినది ఆనాటి విశ్వకర్మలే, అలాంటి ఆధారాలే మన సనాతన హైందవ సంస్కృతికి నేటి సజీవసాక్షాలు. ఎంతో ఘనమైన కాకతీయ గడ్డపై పుట్టిన ప్రతి వారు ధన్యజీవులే, కాకతీయులను స్మరిస్తూ ప్రతి ఏటా నిర్వహించుకుంటున్న మహోత్సవాలే ఈ కాకతీయ కళా వైభవం అని మహోత్సవాల నిర్వాహకులు డా. శాంతి కృష్ణ ఆచార్య పేర్కొన్నారు

ప్రపంచవ్యాప్తంగా కళా రంగంతో పాటు వివిధ సేవా రంగాలలో విశిష్ట సేవలు అందించిన తెలుగువారిని గుర్తించి వారు రెట్టింపు ఉత్సాహంతో ఆయా రంగాలలో సేవలు అందించాలని వారికి విశిష్ట పురస్కారాలను అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో ఈ మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు డా. ఆచార్య తెలియజేశారు

కాగా ఈ మహోత్సవాల పోస్టర్ ను వరంగల్ కూడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి ఆవిష్కరించారు ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రతీక, ఆరాధ్య దైవం "బతుకమ్మ తల్లి" ఆవిర్భావ వాస్తవ చరిత్రను సేకరించి "బతుకమ్మ తల్లి గ్రంధాన్ని" రచించడంతో పాటు ప్రపంచంలోని అనేక దేశాల చారిత్రక ప్రదేశాలలో కళా మహోత్సవాలను నిర్వహించి తెలంగాణ రాష్ట్ర పక్షాన భారతీయ కళావైభవానికి ప్రపంచ స్థాయి గుర్తింపులతో మరింత శోభను చేకూర్చడంతోపాటు ప్రపంచవ్యాప్తంగా 1 లక్షకు పైగా తెలుగు వారైనా వివిధ రంగాల్లో విశిష్ట సేవా దృక్పధులను గుర్తించి ఆయా రంగాలలో వారికి మరింత ప్రోత్సాహాన్ని అందించడం కోసం అంతర్జాతీయ వేదికలపై ఘనంగా సన్మాన సత్కారాలను అందిస్తూ...
2 లక్షలకు పైగా కళాకారులకు కళా రంగంలో మెలకువలను నేర్పి వారిని వేదికలపై కళా ప్రదర్శనలు ప్రదర్శించుటకు ప్రోత్సహించడం డా. శాంతి కృష్ణ ఆచార్య కే సాధ్యమైందని, విశ్వ మానవాళి సమైక్యతను విస్తరిస్తూ... విశ్వశాంతిని కాంక్షిస్తూ.. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం గావిస్తూ... అంతర్జాతీయ స్థాయి గుర్తింపును ఓరుగల్లు నుండి సాధించడం తెలంగాణ రాష్ట్రానికి ఎంతో గర్వంగా ఉందని సుధారాణి అన్నారు

27న జరగబోయే కాకతీయ కళావైభవానికి తెలంగాణ రాష్ట్ర అమాత్యులతో పాటు తెలంగాణ రాష్ట్ర శాసనసభ తొలి సభాపతి, ప్రస్తుత శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు, పూర్వ ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు, కూడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. కె ఎం కిరణ్ కుమార్ ఎసిపి, అమెరికా ఆటా పూర్వ అధ్యక్షులు డా. వినోద్ కుకునూర్, తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘ గౌరవ అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది ఎ పద్మాచారి, తెలంగాణ బిసి స్టడీ సర్కిల్ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ, తితిదే ఆస్థాన వ్యాఖ్యాత మద్దూరి ఆదిత్య శర్మ, నిరంతర సేవా దృక్పధులు గట్టు మహేష్ బాబు, నిరంతర కళారాదకులు ఈగ మల్లేశం, మెండు రవీందర్, తిరునగరి నరేందర్, డా. పొడిచెట్టి విష్ణువర్ధన్, డా. లాలుకోట వెంకటాచారి, డా. వేములవాడ మదన్ మోహన్, చొల్లేటి కృష్ణమాచారి, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ప్రభుత్వ సలహాదారులు దరువు అంజన్న, దరువు ఎల్లన్నలు కళా రంగంతో పాటు వివిధ రంగాలలో సేవా దృక్పధులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారని డా. ఆచార్య తెలియజేశారు

ప్రతిష్టాత్మకమైన ఏర్పాట్లతో నిర్వహించనున్న ఈ మహోత్సవాలలో ప్రపంచవ్యాప్తంగా కళా రంగంతోపాటు వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన 108 మంది తెలుగు కళాకారులకు మరియు సేవా దృక్పథులకు గౌరవ పురస్కారాలతో ఘనంగా సన్మానించనున్నామని 300కు పైగా కళాకారులు కళా ప్రదర్శనలు ప్రదర్శించనున్నారని మహోత్సవాలకు ప్రపంచవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కళాభిమానులు, ప్రజలు తరలి రావాలని డా. శాంతి కృష్ణ ఆచార్య పిలుపునిచ్చారు

ఈ ప్రోగ్రాంకు సంబంధించిన రిలేటెడ్ మ్యాటర్ పంపడం జరిగింది ప్రోగ్రాంకి ముఖ్యఅతిథిగా హనుమకొండ పచ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారు విచ్చేశారు వీరితోపాటు హైదరాబాదు నుండి సిసిఎస్ ఏసిపి కెఎం కిరణ్ కుమార్ మామూర్ ఎసిపి నర్సింగ్ రోజు వెంకటేష్ , హాస్యనటుడు ఆర్ఎస్ నంద, పారిశ్రామికవేత్త డాక్టర్ తుంపాల వెంకటేశ్వరరావు, ఈగ మల్లేశం, సొల్లేటి కృష్ణమాచారి, సినీ దర్శకులు రమేష్ రాజా పాల్గొన్నారు
గట్టు మహేష్ బాబుకు కాకతీయ కళాబంధు పురస్కారాన్ని ప్రధానోత్సవం చేశారు

# మాల మహానాడు చిట్యాల మండల అధ్యక్షుడిగా ఏలగొండ తిరుపతి

**హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్**

చిట్యాల: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జూకల్ గ్రామానికి చెందిన ఏలగొండ తిరుపతిని మాల మహానాడు చిట్యాల మండల అధ్యక్షుడిగా నియమించారు. మాలల హక్కుల సాధనతో పాటు సామాజిక సమస్యల పరిష్కారం కోసం గత కొంతకాలంగా మాల మహానాడు ఆధ్వర్యంలో తిరుపతి చురుకుగా పనిచేస్తున్నారు.

హైదరాబాద్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నుంచి అధిక సంఖ్యలో మాలలను సమీకరించి తరలించడంలో తిరుపతి కీలకంగా వ్యవహరించారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన రాష్ట్ర కమిటీ, రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో తిరుపతికి చిట్యాల మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించింది.

ఈ సందర్భంగా ఏలగొండ తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మాల మహానాడు ఆశయాలకు అనుగుణంగా మాలల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. తనను చిట్యాల మండల అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు



పిల్లి సుధాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్, యెల మాద్రి చిరంజీవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాలల ఐక్యత, హక్కుల సాధన కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని తిరుపతి పేర్కొన్నారు.

# రెడ్‌క్రాస్ చైర్మన్‌గా విజయచందర్ రెడ్డి

## - ఏకగ్రీవ ఎన్నికపై గీసుకొండ బీజేపీ కార్యకర్తల అభినందనలు




**గీసుకొండ, సెప్టెంబర్ 28, హైదరాబాద్ ఎస్టేట్:**
హనుమకొండ జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన బీజేపీ నాయకుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డిను గీసుకొండ మండల బీజేపీ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సేవా కార్యక్రమాల్లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ములక ప్రసాద్, చొక్కం శ్రీనివాస్, జాన్ విక్రమ్, తుమ్మలపల్లి శంకర్ రావు, కత్తి వెంకటేశ్వర్లు, ఎంబడి రాజశేఖర్, వటుకుల గోపి, తిరుపతిరెడ్డి, కందికొండ ప్రదీప్, మాడిశెట్టి రాము, సంతోష, చల్లా సాంబరాజు, వార్డు సభ్యుడు మరిపూడి రోశయ్య, అరకట్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం సేవలకు గుర్తింపు..

# మల్లయ్యకు ఘన సన్మానం

**హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్**

హన్మకొండ: తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన 50వ స్వర్ణోత్సవాల సభలో సంఘంలో స్వచ్ఛందంగా ఉత్తమ సేవలందిస్తున్న అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్యను ఘనంగా సన్మానించారు. సత్యశోధక్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు బి. చెన్నయ్య చేతుల మీదుగా మల్లయ్యకు శాలువా కప్పి సన్మానించడంతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.
హన్మకొండ ఆర్ట్స్ కళాశాలలో ఆదివారం వరంగల్ జిల్లా అధ్యక్షుడు మాంకాల యాదగిరి అధ్యక్షతన 50వ స్వర్ణోత్సవాల సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మదుపాక ఎల్లయ్య మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ గ్రామాల్లో ప్రజలను చైతన్యవంతులను చేయడంలో పుల్ల మల్లయ్య చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అంబేద్కర్ యువజన సంఘాన్ని బలోపేతం చేయడంలో ఆయన కీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు.
దళితులు, మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, రాజ్యాంగంపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మల్లయ్య నిరంతరం పోరాడుతున్నారని పేర్కొన్నారు. సంఘం కోసం ఆయన అందిస్తున్న



సేవలను గుర్తించి స్వర్ణోత్సవాల సభలో సన్మానించి ప్రశంసా పత్రం అందజేసినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తప్పెట్ల వీరన్న, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అరుణ్‌కుమార్, భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ ఆరకొండ రాజయ్య, ఘనపూర్ మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్, టేకుమట్ల కన్వీనర్ మారపెల్లి కొంరయ్య, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామెల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది

కొడిపల్లి మండలంలోని భుజరంపేట్ గ్రామంలో బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు వచ్చి విజయవంతం చేశారు. అన్నదాన దాతలు పట్లోళ్ల సురేష్, సర్పంచ్ పట్లోళ్ల శ్రీనివాస్, నాయికోటి శ్యాంసుందర్రావు విగ్రహ దాత, నాయికోటి లింగం, ఉప సర్పంచ్ కొడిపల్లి గోపాల్, పట్లోళ్ల మధు కిరణ్, జగన్మోహన్ రెడ్డి, సంద్రు యాదగిరి, ఆకుల శేఖర్, బజరంగ్దళ్ యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ






RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER — తెలుగు దిన పత్రిక — hyderabadestate.co.in
29 సెప్టెంబర్ మంగళవారం 2026

# వరంగల్ పశ్చిమలో గెలిచేది బీజేపీయే.

**- దిగజారుడు రాజకీయాలకు కేర్ ఆఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ.**

**- కాంగ్రెస్ నాయకులు అధికార మదంతో మహిళలపై, కార్యకర్తలపై దాడులు చేయడం దారుణం.**

**- 15వ ఆర్థిక సంఘం నిధుల పనులను తమ ఖాతాలో వేసుకుంటూ అబద్ధాల ప్రచారం.**

**- కేంద్ర మంత్రులపై విమర్శలు మాని, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలి.**

**- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై రావు పద్మారెడ్డి తీవ్ర ధ్వజం.**

**- నరేంద్ర మోడీ గారిపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం బిజేపి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి ఆగ్రహం**

**- ప్రతిపక్ష కార్పొరేటర్ల డివిజన్లలో అభివృధి నీ అడ్డుకుంటున్న ఎమ్మెల్యే - 59వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి.**

హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ

హనుమకొండ హంటర్ రోడ్డులోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీజేపీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కాంటెస్టెడ్ కాండిడేట్ శ్రీమతి రావు పద్మారెడ్డి గారు, బిజెపి జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, +ఔవీజ 59వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత నాయిని రాజేందర్ రెడ్డి వైఖరిపై, వారి వైఫల్యాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

ఈ సందర్భంగా శ్రీమతి రావు పద్మారెడ్డి గారు మాట్లాడుతూ... 59వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డిపై నాయిని రాజేందర్ రెడ్డి మరియు కాంగ్రెస్ నేతలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అధికార మదంతో కాంగ్రెస్ నాయకులు బీజేపీ కార్యకర్తలపై దాడులు చేయడం, ఒక మహిళ అని కూడా చూడకుండా లక్ష్యంగా చేసుకోవడం సిగ్గుచేటని, కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందని విమర్శించారు.

ఎమ్మెల్యే ఎన్ని గంతులు వేసినా, ఎన్ని రాజకీయ నాటకాలు ఆడినా రాబోయే ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ గడ్డపై గెలిచేది భారతీయ జనతా పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం మాని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అభివృద్ధి పనులు చేయకుండా కేవలం శంకుస్థాపనలు, కొబ్బరికాయలు కొట్టడానికే పరిమితమయ్యారని విమర్శించారు. 15వ ఆర్థిక సంఘం (కేంద్ర) నిధులతో జరిగిన పనులను కూడా తామే చేశామని అబద్ధాలు ప్రచారం చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాకతీయ యూనివర్సిటీ కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం గతంలో రూ. 7.5 కోట్లు ఉంటే, ఇప్పుడు అది రూ. 15.7 కోట్లకు ఎలా పెరిగింది? ఎవరి కమీషన్ల కోసం ఈ మొత్తాన్ని పెంచారో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి.

గత పదేళ్లలో దీ=ూ పాలనపై పోరాడింది ఒక్క బీజేపీ మాత్రమేనని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ల కృషి వల్లే కాజీపేట వ్యాగన్ కోచ్ ఫ్యాక్టరీ, రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు, వేయి స్తంభాల గుడి పునరుద్ధరణ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మామునూర్ ఎయిర్‌పోర్ట్ వంటి అనేక అభివృద్ధి పనులు సాధ్యమయ్యాయని గుర్తుచేశారు.

సొంత నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, తమ అల్లుడి పెత్తనంపై మాట్లాడకుండా కేంద్ర మంత్రులపై వ్యక్తిగత విమర్శలు, హెచ్చరికలు చేయడం సిగ్గుచేటన్నారు.

సెక్యూరిటీ లేకుండా రమ్మంటూ ఎమ్మెల్యే సవాళ్లు విసరడం విడ్డూరంగా ఉందని, బీజేపీ కార్యకర్తల సత్తా ఏంటో కాంగ్రెస్‌కు బాగా తెలుసని హెచ్చరించారు. మేము తలుచుకుంటే సెక్యూరిటీ




ఉన్నా కూడా ఎమ్మెల్యే బయట అడుగుపెట్టలేరని, ఇకనైనా పిచ్చి ప్రేలాపనలు కట్టిపెట్టకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో పలువురు బీజేపీ జిల్లా నాయకులు సంద్ర మధు, నర్మెట్ట శ్రీనివాస్ రావు గౌడ్, సంపత్ రెడ్డి, మలోత్ నాను నాయక్, మహేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జితేందర్, రోకుల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల పోషణకు.. ఖనిజ బలం!

## - 40 మంది పాడి, గొర్రెల పెంపకందారులకు ఉచితంగా ఖనిజ లవణ మిశ్రమం

గీసుకొండ, సెప్టెంబర్ 28, హైదరాబాద్ ఎస్టేట్: పశువుల పెంపకంలో పోషణ పద్ధతులు, యాజమాన్య మెలకువలపై పాడి రైతులు, గొర్రెల పెంపకందారులకు అవగాహన కల్పించడంతో పాటు ఉచితంగా ఖనిజ లవణ మిశ్రమాన్ని అందించారు. గీసుకొండ మండలంలోని అనంతారం, నందనాయక్ తండాల్లో పశు వైద్య, పశుసంవర్ధక శాఖ, పీవీసీ కొమ్మాల, కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమాలు నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ విజయ్‌భాస్కర్ మాట్లాడుతూ నేల, పశుగ్రాసంలోని మూలకాల లోపాలను ఆధారంగా చేసుకుని పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం రూపొందించిన ఖనిజ లవణ మిశ్రమాన్ని పశువులకు అందించడం వల్ల పాల ఉత్పత్తి సామర్థ్యం పెరగడంతో పాటు ఎదకు సంబంధించిన సమస్యలు తగ్గుతాయని తెలిపారు. అనంతారంలో 20 మంది ఎస్సీ పాడి రైతులకు, నందనాయక్ తండాలో 20 మంది ఎస్టీ గొర్రెల పెంపకందారులకు ఉచితంగా ఖనిజ




లవణ మిశ్రమాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమాలను సర్పంచులు తాటికాయల సతీష్, భూక్యా వీరేందర్ ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ సాయిచంద్, పశువైద్యాధికారులు డాక్టర్ చి.శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ గైని శ్రీనివాస్, పశువైద్య సహాయకుడు కవికుమార్, గోపాలమిత్రులు ఇస్మాయిల్, రమేష్ పాల్గొన్నారు.

# సొంత నిధులతో సర్పంచ్ ఉదారత

**- ఎంపీడీవో కార్యాలయానికి రూ.10 వేల విలువైన కప్పులు, సాసర్లు అందజేత**



**గీసుకొండ, సెప్టెంబర్ 28, హైదరాబాద్ ఎస్టేట్:**

గీసుకొండ గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్‌కుమార్ తన సొంత నిధులతో ఎంపీడీవో కార్యాలయానికి అవసరమైన సామగ్రిని అందించారు. ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు రూ.10 వేల సొంత ఖర్చుతో 100 కప్పులు, సాసర్లను కొనుగోలు చేసి సోమవారం కార్యాలయానికి అందజేశారు. గీసుకొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి పోలు రాజేంద్రప్రసాద్ ఈ సామగ్రిని ఇన్‌చార్జి ఎంపీడీవో అసూరి మారిన్‌గంటి వెంకట కమలాకర్‌కు అందించారు. సమావేశంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని కార్యాలయ అవసరాలకు సొంత నిధులతో సామగ్రి అందించిన సర్పంచ్ రాజ్‌కుమార్‌కు అధికారులు, సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శత్రుఘ్నరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కొండల్‌రెడ్డి, పంచాయతీ ఆపరేటర్లు వేల్పుల సురేష్‌యాదవ్, రఘుసాల రాజేష్, కారోబార్ ఎం.డి. అలీ తదితరులు పాల్గొన్నారు.

# బడి తెరిచారు.. పిల్లల భవిష్యత్తుకు బాట వేశారు!

**- 16 ఏళ్ల తర్వాత పునఃప్రారంభమైన పాఠశాలలో విద్యార్థులకు తహసీల్దార్ అండ..**

**- సొంత నిధులతో రూ.10 వేల విద్యాసామగ్రి**

**గీసుకొండ, సెప్టెంబర్ 28, హైదరాబాద్ ఎస్టేట్:**

16 ఏళ్ల విరామం తర్వాత బడి తలుపులు తెరుచుకున్నాయి. కానీ పాఠశాలకు వచ్చిన పేద విద్యార్థుల చేతుల్లో బ్యాగులు, నోట్‌బుక్స్, కంపాస్ బాక్సులు లేవు. వారి పరిస్థితిని గమనించిన గీసుకొండ తహసీల్దార్ ఎం.డి. రియాజుద్దీన్.. ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూడకుండా తన సొంత నిధులతో విద్యాసామగ్రి అందించి విద్యార్థులకు అండగా నిలిచారు. కొమ్మాల రెవెన్యూ పరిధిలోని సూర్య తండా ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించేందుకు ఇటీవల పాఠశాలకు వెళ్లిన తహసీల్దార్ విద్యార్థుల పరిస్థితిని గమనించారు. 16 ఏళ్ల తర్వాత పాఠశాల తిరిగి ప్రారంభమైన నేపథ్యంలో పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు అవసరమైన విద్యాసామగ్రి అందుబాటులో లేదని తెలుసుకున్నారు. వెంటనే స్పందించిన ఆయన సుమారు రూ.10 వేల సొంత నిధులతో బ్యాగులు, నోట్‌బుక్స్, కంపాస్ బాక్సులు తదితర సామగ్రిని కొనుగోలు చేశారు. వాటిని సోమవారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా రియాజుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకునేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని అన్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత పునఃప్రారంభమైన పాఠశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.




తహసీల్దార్ స్వయంగా స్పందించి విద్యార్థులకు విద్యాసామగ్రి అందించడంపై తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ పాలనాధికారి రవికుమార్, ఉపాధ్యాయులు సుధారాణి, రజినీకాంత్, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రముఖ వ్యాపారవేత్త గట్టు మహేష్ బాబు సేవలు అభినందనీయం...

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...




**హనుమకొండ బ్యూరో హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ సెప్టెంబర్ 28:**
ప్రముఖ వ్యాపారవేత్త గట్టు మహేష్ బాబు సేవలు అభినందనీయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో శ్రీ శాంతి కృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కాకతీయ కళావైభవం, అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గట్టు మహేష్ బాబు చేసిన సేవలకు గాను కాకతీయ కళ సేవా బాంధవుడు అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గట్టు మహేష్ బాబు మాట్లాడుతూ ఇంతటి మహోన్నతమైన అవార్డును నాకు అందజేసిన పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డికి మరియు శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి నిర్వాహకులు ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, విశ్వ కళావిరాట్ డా. శాంతి కృష్ణ ఆచార్య గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాననీ గట్టు మహేష్ బాబుఅన్నారు.

# చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కందుకూరులో ధర్నా

హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 28
రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిగురింత పారిజాత నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కందుకూరు చౌరస్తాలో చీఫ్ ఎలక్షన్ కమీషనర్ జ్ఞానేష్ కుమార్ ను విధుల నుండి తొలగించాలని సామనర్సింహా రెడ్డి ఫంక్షన్ హాల్ నుండి కందుకూరు ఆర్ డి ఓ కార్యాలయం వరకు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ ముఖ్య అతిధి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పరిరక్షణ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, ప్రజల ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పోరాటానికి నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్,కందుకూరు మండల అధ్యక్షులు రాణా ప్రతాప్ రెడ్డి, మహేశ్వరం మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్,మాజీ జిల్లా పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి,ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
27 సెప్టెంబర్ ఆదివారం 2026

# ఓటు హక్కుపై దాడిని సహించం.

## - కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై సమగ్ర విచారణ జరపాలి.

## - జ్ఞానేశ్వర్ కుమార్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే నాయిని..

## - హనుమకొండ డీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు ,ఎంపీ..

**తేదీ :28/09/2026-సోమవారం హనుమకొండ జిల్లా**

**హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ**

దేశ ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటు హక్కును పరిరక్షించాల్సిన ఎన్నికల సంఘం పనితీరుపై తీవ్రమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ఓటర్ల జాబితాలో అక్రమ మార్పులు, తొలగింపులపై సమగ్ర విచారణ జరిపించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు డిమాండ్ చేశారు. ఓటు చోరీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఏఐసీసీ ఆదేశాల మేరకు సోమవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

హనుమకొండ హార్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుంచి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు , వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య గారు , పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు , డీసీసీ అధ్యక్షుడు శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,టీపీసీసీ ప్రధానకార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్,దుద్దిళ్ల శ్రీను బాబు,జుఎ శ్రీనివాస్ రావు,టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ తదితరులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేసి, జ్ఞానేశ్వర్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కే ప్రజల అత్యంత కీలకమైన ఆయుధమని, ఆ ఓటు హక్కును హరించే ఏ ప్రయత్నాన్నైనా కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై తక్షణమే స్వతంత్ర, సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల సంఘం పనితీరుపై వస్తున్న ఆరోపణలు మరింత తీవ్రమైన చర్చకు దారితీశాయని ఆయన పేర్కొన్నారు. ా×= ప్రక్రియకు సంబంధించి ఎన్నికల సంఘంలోని ఇతర కమిషనర్లు కూడా కొన్ని నిర్ణయాలపై అభ్యంతరాలు వ్యక్తం చేశారన్న మీడియా కథనాలను కేంద్రం ప్రభుత్వం ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు.జ్ఞానేశ్వర్ కుమార్ పై చర్యలకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు తీసుకోవడం లేదని మండిపడ్డారు.

దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ లేవనెత్తుతున్న ఓటు చోరీ అంశాన్ని ప్రతి ప్రజాస్వామ్యవాది తీవ్రంగా పరిగణించాలని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉండాలంటే ఓటర్ల జాబితా తయారీ నుంచి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశ పారదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఇటీవల కూడా ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై తీవ్ర విమర్శలు చేస్తూ ఈ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు.ప్రజల ఓటు హక్కును ఎవరూ కాలరాయలేరు. ఓటర్ల జాబితాలో అక్రమ మార్పులు జరిగాయన్న ఆరోపణలు నిజమైతే అవి ప్రజాస్వామ్యంపై దాడి వంటివే. అందుకే విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలి అని ఎమ్మెల్యే నాయిని డిమాండ్ చేశారు.




కాంగ్రెస్ పార్టీ 125 ఏళ్లకు పైగా దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిందని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. రైల్వేలు, ా×జ, దూచీూ వంటి దేశ ప్రజలకు ఉపయోగపడే సంస్థలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వాల పాత్ర ఉందని పేర్కొన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్తోందని ఆయన ఆరోపించారు. దూచీూ వంటి సంస్థల సామర్థ్యాన్ని దెబ్బతీసి ప్రైవేట్ టెలికాం సంస్థలకు లబ్ధి చేకూర్చే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రైల్వేలు, ా×జ తదితర రంగాల విషయంలోనూ ప్రైవేటీకరణపై కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తం చేస్తోందన్నారు.
బీజేపీ ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థపై భారీ అప్పుల భారం మోపిందని కూడా ఆయన ఆరోపించారు. యువత భవిష్యత్తుతో ముడిపడిన పోటీ పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలు, అవకతవకలపై కూడా కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

వరంగల్ అభివృద్ధి విషయంలో కూడా బీజేపీ నేతలు కేవలం ప్రెస్‌మీట్లకు పరిమితమవుతున్నారని నాయిని విమర్శించారు. మామునూరు విమానాశ్రయం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ఎవరి పాత్ర ఎంత ఉందో ప్రజలకు తెలుసని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో వరంగల్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను కూడా తమవేనంటూ చెప్పుకోవడం సరికాదని ఆయన అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలుసని, అభివృద్ధి పనుల్లో ఎవరు కృషి చేశారో ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యంలో అధికారానికి మూలం ప్రజలేనని, ప్రజల ఓటు హక్కును ఎవరూ తక్కువ చేసి చూడలేరని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు తలెత్తకుండా ఎన్నికల సంఘం ప్రతి ఆరోపణకు పారదర్శకంగా సమాధానం చెప్పాలని కోరారు.

అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ పక్షాన ఓటర్ల జాబితాలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమ మార్పులు, ఓటర్ల తొలగింపులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు లేఖను అందజేశారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, డీసీసీ నాయకులు, జిల్లా, నగర కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, NSUI నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్టార్ యూత్ అసోసియేషన్ లడ్డు వేలం పాటలో 43,500 కు దక్కించుకున్న సర్పంచ్ బీరప్ప



**హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 28**

కందుకూరు మండలంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో కొలనుగూడ లో శనివారం వినాయక శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వివిధ వినాయక మండపాల వద్ద లడ్డూల వేలం పాటలు నిర్వహించగా భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కొలనుగూడలో ని రాక్ స్టార్ యూత్ వద్ద నిర్వహించిన లడ్డూ వేలంలో గొరికేలా బీరప్ప సర్పంచ్ రూ.43.500 వేలకు లడ్డూను దక్కించుకున్నారు.
కలిసిపోవడం, మనిషి జీవితం కూడా ప్రకృతి నుండి వచ్చి తిరిగి ప్రకృతిలోనే కలిసిపోతుందనే సత్యాన్ని తెలియజేయడం దీని ఉద్దేశం. అలాగే బాధలను, అహంకారాన్ని నీటిలో వదిలేసి, విఘ్నాలను తొలగించమని కోరుతూ గణపతిని సాగనంపడం అనవాయితీ. శోభాయాత్రలో డీజే సౌండ్స్, కోలాట నృత్యాలు, భజన కీర్తనలతో యువత పోరిత్తించింది. "జై బోలో
రాక్ స్టార్ యూత్ సభ్యులు

అద్యక్షులు
రాసూరి వేణు కుమార్ యూత్ ఉపద్యక్షులు
బత్తుల సాయి కృష్ణా రెడ్డి

ముఖ్య కార్యదర్శులు

పోతురాజు ప్రశాంత్ గౌడ్,
శ్రీకాంత్ యాదవ్. ముఖ్య సలహదారు గౌర శ్రీను, ఆనేమోనీ సాయి. యూత్ కార్యదర్శులు
శ్రీశైలం యాదవ్,జమాల్ సాయి కిరణ్,బండ రామ్, ప్రశాంత్( లోఫర్),సంపత్,
నాగరాజు,శివకుమార్,అరవింద్, రాకేష్,అర్జున్,
ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ గోరికల బీరప్ప, ఉప సర్పంచ్ బండ వేణు,కరణ్, బీరప్ప, బండ శైలం,రవీందర్, పోతురాజు యాదయ్య, శ్రీశైలం, కోడూరి జంగయ్య,శ్రీకాంత్, శేఖర్, పోతురాజు మహేష్ గౌడ్,( జర్నలిస్ట్) శ్రీనివాస్ రెడ్డి,నరసింహా, శ్రీధర్,
సభ్యులు, యువకులు మహిళలు పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.
గ్రామంలో శివాజీ యూత్ వినాయక మండపం వద్ద లడ్డూను బండ మహేందర్ రూ.42.000 వేలకు, కైవసం చేసుకున్నారు. ఎస్సీ సంఘం గల్లీలోని రెయిన్బో యూత్ లడ్డూను ఆధర్ల కిష్టయ్య ( వేణు) రూ.25, 000 వేలకు కైవసం చేసుకున్నారు.

# ఎస్ఐఆర్‌పై భగ్గుమన్న కాంగ్రెస్

## - పోచమ్మ మైదాన్‌లో రాస్తారోకో.. - గంటపాటు స్తంభించిన ట్రాఫిక్

**వరంగల్, సెప్టెంబర్ 28, హైదరాబాద్ ఎస్టేట్:**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కేంద్ర ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆందోళనతో వరంగల్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు జిల్లా డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో సోమవారం పోచమ్మ మైదాన్ సెంటర్‌లో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కుడా చైర్‌పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి, శాసనమండలి సభ్యుడు, మాజీ మంత్రి బసవరాజు సారయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ పేరుతో అర్హులైన ఓటర్లను జాబితాల నుంచి తొలగించే పరిస్థితి ఏర్పడుతోందని గుండు సుధారాణి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు ఓటర్లలో అయోమయానికి దారితీస్తున్నాయని విమర్శించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో లోపాలను



సరిదిద్ది అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. నిరసనలో భాగంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం సుమారు గంటపాటు రాస్తారోకో చేపట్టడంతో పోచమ్మ మైదాన్ సెంటర్‌లో నాలుగు వైపులా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



అనంతరం కాంగ్రెస్ నాయకులు జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

# ఓటర్ల జాబితా అక్రమాలపై కాంగ్రెస్ మహా ధర్నా

## - ఎస్ఐఆర్‌పై సమగ్ర విచారణ జరపాలి.. - సీఈసీపై చర్యలు తీసుకోవాలి

**హనుమకొండ, సెప్టెంబర్ 28, హైదరాబాద్ ఎస్టేట్:**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో ఏకపక్ష నిర్ణయాలు, అక్రమ మార్పులు జరిగాయని ఆరోపిస్తూ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మహా ధర్నా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి నేతృత్వంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం నుంచి కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులతో నినాదాలు చేస్తూ కలెక్టరేట్‌కు చేరుకున్న నాయకులు, కార్యకర్తలు అక్కడ బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఓటర్ల జాబితాలో జరిగినట్లు ఆరోపిస్తున్న మార్పులు, చేర్పులు, తొలగింపులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకుల బృందం జిల్లా కలెక్టర్ ఛాహత్ బాజ్‌పాయ్‌ను కలిసి వినతిపత్రం



అందజేసింది. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎన్నికల సంఘం ఏకపక్షంగా వ్యవహరించి ఓట్ల చేర్పులు, తొలగింపులకు పాల్పడిందని ఆరోపించారు. ఎన్నికల సంఘం వ్యవహారాలపై కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ గతంలోనే ప్రశ్నలు లేవనెత్తారని గుర్తుచేశారు. గత పది నెలల్లో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్‌సింగ్ సంధు, వివేక్ జోషి అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా మార్పులపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగేలా పారదర్శకతను నిర్ధారించాలని కోరారు. కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జిలు పల్లె శ్రీనివాస్‌గౌడ్, దుద్దిళ్ల శ్రీనుబాబు, డీసీసీ మీడియా, కమ్యూనికేషన్ కమిటీ చైర్మన్ మార్క విజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి తదితరులు పాల్గొన్నారు. జిల్లా, మండల, డివిజన్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
27 సెప్టెంబర్ ఆదివారం 2026

# ప్యారడైజ్‌లో కేసీఆర్ డైలాగ్స్ బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆనందం

## థియేటర్లలో మార్మోగుతున్న తెలంగాణ యాస.. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన శంకరన్న పాత్ర

**హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్**

హైదరాబాద్: నేచురల్ స్టార్ నాని నటించిన 'ది ప్యారడైజ్' సినిమాలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పోలిన ఎమ్మెల్యే శంకరన్న పాత్ర ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. నటుడు ప్రియదర్శి పోషించిన ఈ పాత్రలో తెలంగాణ యాస, బాడీ లాంగ్వేజ్, సంభాషణల తీరు కేసీఆర్‌ను గుర్తు చేసేలా ఉండటంతో సినిమా థియేటర్లలో అభిమానుల నుంచి విశేష స్పందన కనిపిస్తోంది.సినిమాలో గుర్తింపు కోసం పోరాడుతున్న సవారీ తెగ ప్రజలకు అండగా నిలిచే శంకరన్న పాత్ర.. వారి సమస్యలను అర్థం చేసుకుని వారికి గుర్తింపు తీసుకొస్తానని చెప్పే సన్నివేశం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా



"సావు నోట్లో తలకాయ పెట్టేసినారే.. మీకు గుర్తింపు తీసుకొస్తా" అనే డైలాగ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.కేసీఆర్‌ను పోలిన ఈ పాత్ర తెరపై కనిపించిన సమయంలో థియేటర్లలో అభిమానుల నుంచి కేరింతలు, చప్పట్లు వినిపిస్తున్నాయని పలు కథనాలు పేర్కొన్నాయి. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కూడా ఈ సన్నివేశాలను సోషల్ మీడియాలో పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా 'ది ప్యారడైజ్' చిత్రాన్ని వీక్షించారు. సినిమాలో కేసీఆర్‌ను పోలిన పాత్ర కనిపించే కొద్దిసేపు సన్నివేశాలకు థియేటర్లలో వచ్చిన స్పందనపై ఆయన వ్యాఖ్యానించారు. సినిమా అస్తిత్వం కోసం పోరాటం, అణిచివేతపై పోరాటం వంటి అంశాలను ప్రస్తావిస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.కేసీఆర్‌ను పోలిన పాత్ర, తెలంగాణ యాసలోని డైలాగులు, తెరపై ఆ పాత్రకు వచ్చిన స్పందన ప్రస్తుతం రాజకీయ వర్గాలతో పాటు సినీ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారాయి.

# రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్మిక సెల్ జిల్లా కో-కన్వీనర్‌గా రాపాక రాంబాబు



**రంగారెడ్డి, సెప్టెంబర్ 28:**
బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్మిక సెల్ కో-కన్వీనర్‌గా రాపాక రాంబాబు నియమితులయ్యారు. జిల్లా కార్మిక సెల్ అధ్యక్షుడు అందె శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పాలకుర్తి శేషగిరిరావు, కోటి, కార్మిక సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భార్య దూరంగా ఉండటంతో ఒంటరితనం.. యువకుడి ఆత్మహత్య

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 28:-**

రంగారెడ్డి జిల్లా: బాలాపూర్ మండలం కుర్మల్‌గూడలో విషాద ఘటన చోటుచేసుకుంది. భార్య ప్రసవం అనంతరం పుట్టింటికి వెళ్లడంతో ఒంటరిగా ఉంటున్న ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం.. కుర్మల్‌గూడ గ్రామంలోని ఆర్‌జీకే అపార్ట్‌మెంట్ బ్లాక్ నంబర్ 41/4లో నివసిస్తున్న అలకుంట ఏ వడ్డీ అంబన్న (23) జీహెచ్‌ఎంసీలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతడి భార్యకు మూడు నెలల క్రితం ప్రసవం కావడంతో అప్పటి నుంచి పుట్టింట్లోనే ఉంటోంది. దీంతో అంబన్న ఒంటరిగా నివసిస్తూ భోజనం కోసం తండ్రి అలకుంట సారమంద ఇంటికి వచ్చేవాడని తెలిపారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 22న తెల్లవారుజామున సుమారు 3:30 గంటలకు అంబన్నను విధులకు వెళ్లేందుకు నిద్రలేపడానికి తండ్రి అతడి గదికి వెళ్లాడు. తలుపు ఎంతకీ తెరవకపోవడంతో పక్కనే ఉన్న కిటికీ ద్వారా తలుపు తెరిచి చూడగా అంబన్న ఉరేసుకున్న స్థితిలో కనిపించాడు. వెంటనే కుటుంబ సభ్యులు, స్థానికుల సహాయంతో అతడిని కిందకు దించినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. అంబన్నకు మద్యం సేవించే అలవాటు ఉందని, భార్య దూరంగా ఉండటంతో ఏర్పడిన ఒంటరితనం, మానసిక ఆవేదన కారణంగానే ఈ ఘటన జరిగి ఉండొచ్చని



తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతిపై తమకు ఎలాంటి అనుమానాలు లేవని తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బిజెపి కార్మిక విభాగం సూర్యాపేట ఇన్చార్జిగా పాలకుర్తి శేషగిరిరావు

**ఎల్బీనగర్ సెప్టెంబర్ 28**
హైదరాబాద్ గత నాలుగు దశాబ్దాలుగా పార్టీ సిద్ధాంతాల పట్ల సమాజం పట్ల వారికి ఉన్న నిబద్ధత క్రమశిక్షణ సమర్థవంతమైన సేవలను గుర్తించి సమగ్ర సమీక్ష సీనియర్ నాయకుల సలహాల మేరకు భారతీయ జనతా పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్ అందే శ్రీనివాస్ ఆధ్వర్యంలో లేబర్ సెల్ కార్మిక విభాగం సూర్యాపేట జిల్లా ఇంచార్జిగా పాలకుర్తి శేషగిరిరావును నియమించడమైనది.బీజేపీ కార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్ అందే శ్రీనివాస్ చేతుల మీదుగా పాలకుర్తి శేషగిరిరావు నియామక పత్రాన్ని అందుకున్నారు. తనపై నమ్మకం ఉంచి తనకు అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తూ, కార్మికుల సమస్యలు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా పనిచేస్తూ కార్మికుల సంక్షేమానికి పాటుపడుతూ సంస్థ బలోపేతానికి కృషి చేస్తానని పాలకుర్తి శేషగిరిరావు తెలిపారు.



# ప్రజావాణి అర్జీలపై కలెక్టర్ సీరియస్

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 28:-**

రంగారెడ్డి జిల్లా: ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేయకుండా, ప్రజావాణికి వచ్చిన ప్రతి అర్జీని ప్రాధాన్యతతో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, రెవెన్యూ, సంక్షేమం, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మొత్తం 89 అర్జీలు



అందగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 54, ఇతర శాఖలకు సంబంధించినవి 35 ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. అవసరమైన చోట క్షేత్రస్థాయిలో



పరిశీలనలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను తెలుసుకుని సమస్యలకు పరిష్కారం చూపాలని ఆదేశించారు.అర్జీల పరిష్కార పురోగతిని సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్మయి, జిల్లా రెవెన్యూ అధికారి శారదతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెఖ్యా నాయక్ తండాకు ప్రత్యేక పంచాయతీ

## - 2018 నుంచి పోరాటం.. ఆర్‌టీఐలో నిధుల లెక్కలపై ప్రశ్నలు

**సంగెం, సెప్టెంబర్ 28, హైదరాబాద్ ఎస్టేట్:**




రెఖ్యా నాయక్ తండాను ప్రత్యేక నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని రేవంత్ రాథోడ్ డిమాండ్ చేశారు. 2018లో గ్రామపంచాయతీల పునర్విభజన సమయంలో గ్రామసభ, ప్రజాభిప్రాయం, స్థానిక తీర్మానం లేకుండానే సుమారు ఏడు కిలోమీటర్ల దూరంలోని పోచమ్మ తండా గ్రామపంచాయతీలో తమ తండాను కలిపారని తెలిపారు. పరిపాలనా కేంద్రం దూరంగా ఉండటంతో ప్రభుత్వ సేవలు పొందడం, అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు సాధించుకోవడంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రత్యేక పంచాయతీ కోసం 2018 నుంచి అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఆర్‌టీఐ ద్వారా సేకరించిన సమాచారంలో 2018 తర్వాత కూడా రెఖ్యా నాయక్ తండాకు సంబంధించిన నిధులు వంజరపల్లి గ్రామపంచాయతీలో జమ లేదా సర్దుబాటు అవుతున్నట్లు వివరాలు ఉన్నాయని రేవంత్ రాథోడ్ తెలిపారు. తండా పోచమ్మ తండా గ్రామపంచాయతీలో ఉన్నప్పటికీ నిధుల లెక్కలు వంజరపల్లి గ్రామపంచాయతీలో కొనసాగడంపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. 2018 నుంచి తండాకు సంబంధించిన నిధులపై పూర్తి స్థాయి ఆడిట్ నిర్వహించి, తండాకు అర్హమైన నిధులు తండా అభివృద్ధికే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెఖ్యా నాయక్ తండా సమస్యను కేవలం పరిపాలనా అంశంగా కాకుండా ప్రజల హక్కులు, మౌలిక సదుపాయాలతో ముడిపడిన సమస్యగా ప్రభుత్వం పరిగణించాలని కోరారు. ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటు చేయడంతో పాటు నిధులపై సమగ్ర విచారణ చేపట్టి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే చట్టబద్ధమైన మార్గాల్లో జాతీయ ఎస్టీ కమిషన్, ఇతర సంబంధిత సంస్థల దృష్టికి తీసుకెళ్లి పోరాటం కొనసాగిస్తానని రేవంత్ రాథోడ్ స్పష్టం చేశారు.

# మూఢనమ్మకానికి మూకదాడి.. 14 మందిపై పోలీసుల ఉక్కుపాదం

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 28:-**

రంగారెడ్డి జిల్లా: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండలం, నోములలో కలకలం రేపిన వృద్ధురాలిపై దాడి ఘటనపై పోలీసులు కొరడా ఝుళిపించారు. చేతబడి చేస్తుందనే అనుమానంతో 60 ఏళ్ల వృద్ధురాలిపై దాడికి పాల్పడిన ఘటనలో మొత్తం 14 మందిని గుర్తించి కేసు నమోదు చేసినట్లు ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు వెల్లడించారు. గ్రామంలో మూఢనమ్మకాల ఆధారంగా వృద్ధురాలిపై దాడి చేసిన ఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ ఘటనకు సంబంధం ఉన్న వారిని గుర్తించిన పోలీసులు వారిపై చట్టపరమైన చర్యలకు శ్రీకారం చుట్టారు. కేసు నమోదు చేసిన అనంతరం నిందితుల కోసం గాలింపు చేపట్టారు. అయితే




పోలీసుల చర్యలు ప్రారంభమైన విషయం తెలుసుకున్న కొందరు నిందితులు గ్రామం నుంచి పరారైనట్లు ఏసీపీ తెలిపారు. పరారీలో ఉన్న వారిని అదుపులోకి తీసుకునేందుకు ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిందితులను త్వరలోనే పట్టుకుని చట్ట ప్రకారం రిమాండ్‌కు తరలిస్తామని స్పష్టం




చేశారు. మూఢనమ్మకాల పేరుతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఎవరిపైనా దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. గ్రామాల్లో ఇలాంటి అనుమానాలు లేదా సమస్యలు తలెత్తితే స్వయంగా చర్యలు తీసుకోకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఏసీపీ రాజు సూచించారు.

# హన్మకొండ బిఅక్టోబర్ 2న జనగామలో నల్లా నరసింహులు శత జయంతి సభ

**రిపోర్టర్: హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్**
తెలంగాణ సాయుధ పోరాట వీరుడు నల్లా నరసింహులు శత జయంతి సభను అక్టోబర్ 2న జనగామలో నిర్వహిస్తున్నట్లు మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు తెలిపారు. హనుమకొండ ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ జనగామ కలెక్టరేట్ వద్దగల నల్లా నరసింహులు విగ్రహం వద్ద భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. 1926 అక్టోబర్ 2న కడవెండి గ్రామంలో పద్మశాలి కుటుంబంలో జన్మించిన నల్లా నరసింహులు నిజాం, భూస్వామ్య దోపిడీలపై పోరాడిన యోధుడని కొనియాడారు. బహుజన వీరుల చరిత్రను భావితరాలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో దాసరి జనార్ధన్, డా.రమేష్ ఊరపాటి, డా.సూర్యప్రకాష్, నల్లా నరసింహులు కుమార్తె నల్లా లక్ష్మమ్మ, మండల పరశు రాములు, డా.రాధికా ఊరపాటి, పిట్టల సత్యం, ఆలకు రవీందర్, డా.చెందా మల్లయ్య, వద్నాల నరేంద్ర, ధర్మపురి రాధాకృష్ణ, మాచర్ల సారయ్య, చింతకింది కృష్ణమూర్తి, గజ్జెల దామోదర్, దేవసాని కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.




# మానవ హక్కుల పరిరక్షణకు శ్రీలత సాగర్ కృషి

## "రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు"

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 28:-**

తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ విభాగం ఉపాధ్యక్షురాలిగా నియమితులైన వావిలాల శ్రీలత సాగర్‌ను రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి సుప్రీంకోర్టు న్యాయవాది, హ్యూమన్ రైట్స్ చైర్మన్ అయ్యప్ప, సంస్థ ఫౌండర్ నాగమణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీలత సాగర్‌కు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్మన్ అయ్యప్ప మాట్లాడుతూ.. సామాజిక సేవతో పాటు ప్రజల హక్కుల పరిరక్షణలో శ్రీలత సాగర్ చురుకుగా పనిచేస్తున్నారని తెలిపారు. ఆమెకు అప్పగించిన బాధ్యతలతో తెలంగాణలో హ్యూమన్ రైట్స్ కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. పేదలు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం అందేలా కృషి చేయాలని కోరారు. ఫౌండర్ నాగమణి మాట్లాడుతూ.. మహిళల హక్కుల పరిరక్షణ, సాధికారత కోసం శ్రీలత సాగర్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. నూతన ఉపాధ్యక్షురాలు శ్రీలత సాగర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన చైర్మన్, ఫౌండర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మానవ హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సంస్థ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# మహిళలకు ఆర్థిక బలం..
# రైతులకు అదనపు ఆదాయం

### - పరకాల ఇందిరా మహిళా డెయిరీ నిర్మాణ పనులు
### పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

**దామెర, సెప్టెంబర్ 28, హైదరాబాద్ ఎస్టేట్:**



మహిళలకు ఆర్థికంగా అండగా నిలవడంతోపాటు పాడి రైతులకు అదనపు ఆదాయ మార్గాలను అందించే లక్ష్యంతో దామెర మండల కేంద్రంలో నిర్మిస్తున్న పరకాల ఇందిరా మహిళా డెయిరీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. పనుల పురోగతిని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పరిశీలించారు. డెయిరీ నిర్మాణ ప్రణాళిక, స్థల పరిస్థితులు, రహదారి సౌకర్యాలను అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. పాడి పరిశ్రమను ప్రోత్సహించడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం, మహిళలకు ఆర్థిక అవకాశాలు కల్పించడమే డెయిరీ ఏర్పాటు ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. డెయిరీ నిర్మాణం పూర్తయితే పాడి రంగంపై ఆధారపడే మహిళలు, రైతులకు మరిన్ని అవకాశాలు అందుబాటులోకి వచ్చేలా అభివృద్ధి చేయాలని అన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత ప్రణాళిక ప్రకారం పనులను వేగవంతంగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# క్రీడా ప్రతిభకు జిల్లా వేదిక

### - 2,000 మంది విద్యార్థులకు పోటీ..
### - ప్రతిభ చాటితే తదుపరి స్థాయి బరిలోకి

**హనుమకొండ, సెప్టెంబర్ 28, హైదరాబాద్ ఎస్టేట్:**



క్రీడా ప్రతిభను వెలికితీసి ఉన్నత స్థాయి పోటీలకు పంపేందుకు హనుమకొండలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు వేదికగా నిలిచాయి. జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి పోటీలు, ఎంపికలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. వివిధ క్రీడాంశాల్లో సుమారు 2,000 మంది విద్యార్థి క్రీడాకారులు పాల్గొంటున్నారు. ప్రతిభ ఆధారంగా ఎంపికయ్యే క్రీడాకారులకు తదుపరి స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభించనుంది. ఈ పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడంతోపాటు రాష్ట్ర, జాతీయ స్థాయిలో తమ సత్తా చాటేందుకు మార్గం చూపనున్నాయి. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని అన్నారు. క్రీడలు క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారికి అవసరమైన ప్రోత్సాహం, అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. పాల్గొనే విద్యార్థులకు భోజనం, మంచినీటి సౌకర్యాలను కల్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్, జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్‌గౌడ్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ప్రశాంత్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడా నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులకు ఇక జాప్యం వద్దు

### - ప్రజావాణికి 220 దరఖాస్తులు..
### - ప్రతి వినతినీ పరిశీలించి త్వరగా పరిష్కరించాలి
### : కలెక్టర్ సత్యశారద




**వరంగల్, సెప్టెంబర్ 28, హైదరాబాద్ ఎస్టేట్:**



ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిని ఆశ్రయిస్తే వాటిపై జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖకు వెంటనే పంపించి, సమస్యను సమగ్రంగా పరిశీలించి సకాలంలో పరిష్కారం అందించాలని స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 220 దరఖాస్తులు అందాయి. ఇందులో జీడబ్ల్యూఎంసీకి అత్యధికంగా 74, రెవెన్యూ శాఖకు 56, హౌసింగ్‌కు 16, డీఆర్డీఓకు 15, ఇతర శాఖలకు 59 దరఖాస్తులు వచ్చాయి. ప్రజల నుంచి అధికంగా వినతులు అందిన రెవెన్యూ, జీడబ్ల్యూఎంసీ, హౌసింగ్ శాఖల అధికారులు సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి దరఖాస్తులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ఒక్కో సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు త్వరితగతిన పరిష్కారం అందేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఎల్. కిషోర్‌కుమార్, వై.వి. గణేష్, జడ్పీ సీఈఓ వసంత, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజిరెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ విశ్వప్రసాద్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇప్పలపల్లి గ్రామం నుండి జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలి

### - ఉదయం మరియు సాయంత్రం బస్సు సౌకర్యం కల్పించాలి
### - ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది
### - ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు దూడపాక శ్రీకృష్ణ మాట్లాడుతూ..

**హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్**

భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం ఇప్పలపల్లి గ్రామానికి జిల్లాకు వెళ్లాలంటే ఇలాంటి రవాణా సౌకర్యము లేదు జిల్లా కేంద్రానికి ఏదైనా పని నిమిత్తం వెళ్లాల్సి వచ్చినప్పుడు ప్రైవేటు వాహనాలను అధిక మొత్తంలో కిరాయికి తీసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది దీనివల్ల ప్రజలు విద్యార్థులు వృద్ధులు మహిళలు మరియు రోజువారి పనులుచేసేవారు జిల్లా కేంద్రానికి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు జిల్లా కార్యాలయాలకు సరైన సమయంలో వెళ్లలేకపోతున్నారు దీనివల్ల చాలా రకాలుగా నష్టపోతున్నారు కావున గ్రామ ప్రజల సౌకర్యార్థం ఇప్పలపల్లి గ్రామం నుండి జిల్లా కేంద్రానికి ఉదయం ఒక బస్సు సాయంత్రం ఒక బస్సు నడిచే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించాలని ఇప్పలపల్లి 6వ వార్డు మెంబర్ మరియు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు దూడపాక శ్రీకృష్ణ గారు మొగుళ్ళపల్లి మండల ప్రజావాణిలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో డీఎస్పీ నాయకులు బండారి కుమార్




మరియు శంకర్ గార్లు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌కు స్వస్తి.. పాత సంప్రదాయాలకు పునరుజ్జీవం

### ప్లాస్టిక్ ఇస్తార్లు, గ్లాసులకు బదులు మోతుకు ఆకులు.. రాగి శంభుల్లో మంచి నీరు

**హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్**

పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు సంప్రదాయ పద్ధతుల వైపు అడుగులు

ఆధునిక జీవనశైలిలో ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. శుభకార్యాలు, విందులు, సమావేశాలు, సామూహిక కార్యక్రమాల్లో ప్లాస్టిక్ ఇస్తార్లు, ప్లేట్లు, గ్లాసులను విస్తృతంగా ఉపయోగించి ఒక్కసారి వాడి పడేస్తున్నారు. దీంతో ప్లాస్టిక్ వ్యర్థాలు పెరిగి పర్యావరణానికి తీవ్ర ముప్పుగా మారుతున్నాయి.

ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణ సమస్య మాత్రమే కాకుండా ప్రజారోగ్యంపై కూడా ఆందోళన కలిగిస్తోంది. కొన్ని ప్లాస్టిక్ ఉత్పత్తుల్లో ఉండే రసాయనాలు ఆహారం లేదా పానీయాల్లోకి కలిసే అవకాశం ఉందని శాస్త్రీయ అధ్యయనాలు సూచిస్తున్నాయి. కొన్ని రసాయనాలకు దీర్ఘకాలికంగా గురికావడం వల్ల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఉండవచ్చనే ఆందోళనలు ఉన్నాయి. అందువల్ల వేడి ఆహారం, వేడి పానీయాలను ప్లాస్టిక్ పాత్రల్లో



వాడటం తగ్గించడం ఆరోగ్యపరంగా కూడా జాగ్రత్తగా తీసుకోవాల్సిన చర్య.

ఒకప్పుడు మన పూర్వీకులు ప్రకృతికి అనుగుణంగా జీవించేవారు. శుభకార్యాలు, విందుల్లో మోతుకు ఆకులు, సహజ ఆకులతో తయారైన విస్తర్లు ఉపయోగించేవారు. భోజనం అనంతరం అవి సులభంగా నేలలో కలిసిపోయేవి. ప్లాస్టిక్ వ్యర్థాల సమస్య అప్పట్లో ఉండేది కాదు.

అలాగే తాగునీటికి కూడా ప్లాస్టిక్ గ్లాసులకు బదులుగా రాగి శంభులు, సంప్రదాయ లోహ పాత్రలు ఉపయోగించే ఆచారం ఉండేది. పరిశుభ్రంగా నిర్వహించిన రాగి పాత్రలను ఉపయోగించడం మన సంప్రదాయంలో ఎన్నో తరాలుగా కొనసాగుతోంది.

ఆరోగ్యం కోసం.. ప్రకృతి కోసం

ప్లాస్టిక్‌ను పూర్తిగా తొలగించడం ఒక్కరోజులో సాధ్యం కాకపోయినా, అవసరం లేని సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను క్రమంగా తగ్గించవచ్చు. ముఖ్యంగా సామూహిక కార్యక్రమాల్లో ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లకు బదులుగా పర్యావరణహితమైన ప్రత్యామ్నాయాలను ఉపయోగించడం ద్వారా వ్యర్థాలను తగ్గించవచ్చు.

ప్లాస్టిక్ తగ్గిస్తే కాలుష్యం తగ్గుతుంది.. కాలుష్యం తగ్గితే ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.. మన పూర్వీకుల ప్రకృతి అనుకూల జీవన విధానం నుంచి నేటి తరం కూడా నేర్చుకోవాలి.

ప్లాస్టిక్‌కు స్వస్తి పలికి.. మోతుకు ఆకులకు ఆహ్వానం పలుకుదాం. ప్లాస్టిక్ గ్లాసులకు బదులు సంప్రదాయ పాత్రలను ఉపయోగిద్దాం. ప్రకృతిని కాపాడుతూ.. ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయుదాం.

# కిల వరంగల్ బిడ్డ.. 'వుమన్ ఆఫ్ ది ఫ్యూచర్'

### - ఆలోచనను ఆచరణగా మార్చి.. అంచెలంచెలుగా ఎదిగిన దివ్య కలవకూరి

**వరంగల్, సెప్టెంబర్ 28, హైదరాబాద్ ఎస్టేట్:**

ఒక ఆలోచనతో మొదలైన ప్రయాణం.. పట్టుదలతో సాగిన అడుగులు.. వ్యాపార రంగంలో ప్రత్యేక గుర్తింపు.. మహిళలకు స్ఫూర్తిగా నిలిచే స్థాయికి ఎదుగుదల.. ఇదీ కిల వరంగల్‌కు చెందిన దివ్య కలవకూరి విజయ ప్రస్థానం. మహిళలు సంకల్పిస్తే తమకు తామే అవకాశాలను సృష్టించుకుని పారిశ్రామిక రంగంలో రాణించగలరని చాటుతున్న ఆమెకు ప్రతిష్ఠాత్మక 'వుమన్ ఆఫ్ ది ఫ్యూచర్' పురస్కారం లభించింది. కాజీపేట ఫాతిమా గర్ల్స్ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన దివ్యకు చిన్ననాటి నుంచే సమాజానికి ఉపయోగపడేలా ఏదైనా చేయాలనే ఆలోచన ఉండేది. ఆ ఆలోచనే క్రమంగా వ్యాపార ఆలోచనగా మారింది. సొంతంగా ఏదైనా సాధించాలనే సంకల్పంతో పారిశ్రామిక రంగంలోకి అడుగుపెట్టిన ఆమె.. వ్యాపార విజయంతో పాటు మహిళలకు అవకాశాలు కల్పించడం, మరింత మంది మహిళలను పారిశ్రామిక రంగం వైపు ప్రోత్సహించడం తన లక్ష్యంగా చేసుకున్నారు. పోషక




విలువలతో కూడిన మిల్లెట్ ఆధారిత ఆరోగ్య పానీయాలతో 'మాడ్‌బెరో' సంస్థను ప్రారంభించారు. సహజ పదార్థాలకు ప్రాధాన్యమిస్తూ ఉత్పత్తులను అభివృద్ధి చేసిన ఆమె.. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా కాఫీ ఉత్పత్తుల విభాగంలోకి కూడా విస్తరించారు. క్రమంగా మాడ్‌బెరో ఉత్పత్తులు దేశవ్యాప్తంగా ప్రధాన ఆన్‌లైన్ వాణిజ్య వేదికల ద్వారా వినియోగదారులకు చేరువయ్యాయి. త్వరిత వాణిజ్య వేదికలు, చిల్లర దుకాణాల ద్వారా మరింత విస్తరించే దిశగా సంస్థ అడుగులు వేస్తోంది. వ్యాపారాన్ని కేవలం ఒక సంస్థ నిర్మాణంగా కాకుండా సమాజానికి ఉపయోగపడే మార్గంగా మలచాలనే దివ్య ఆలోచన ఆమె ప్రయాణానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. ముఖ్యంగా




మహిళలు తమలోని ప్రతిభను గుర్తించి స్వయం ఉపాధి, పారిశ్రామిక రంగాల్లో అడుగులు వేయాలనే స్ఫూర్తిని ఆమె అందిస్తున్నారు. ఈ కృషికి గుర్తింపుగా సౌత్ ఇండియన్ ఉమెన్స్ అచీవర్స్ అవార్డ్స్2026లో 'వుమన్ ఆఫ్ ది ఫ్యూచర్' పురస్కారం దక్కింది. సెప్టెంబర్ 27న చెన్నైలో జరిగిన 11వ ఎడిషన్ కార్యక్రమంలో దివ్య ఈ అవార్డును అందుకున్నారు. కిల వరంగల్‌లో మొదలైన ఆలోచన.. అంచెలంచెలుగా ఎదిగి.. ఆరోగ్యకరమైన ఉత్పత్తులతో కుటుంబాలకు చేరువై.. మహిళలకు స్ఫూర్తిగా నిలిచి.. ఇప్పుడు ప్రతిష్ఠాత్మక పురస్కారం అందుకునే స్థాయికి చేరుకోవడం ఆమె విజయ ప్రస్థానంలో మరో మైలురాయిగా నిలిచింది.

# ఎన్నికల పారదర్శకతపై కాంగ్రెస్ గళం

### - జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలంటూ ధర్నా.. - పోచమ్మ మైదానంలో దిష్టిబొమ్మ దహనం

**గ్రేటర్ వరంగల్, సెప్టెంబర్ 28, హైదరాబాద్ ఎస్టేట్:**

ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసాన్ని కాపాడాలని, ఓటు హక్కు పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు వరంగల్‌లో నిరసన చేపట్టారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయూబ్ నేతృత్వంలో సోమవారం పోచమ్మ మైదానం సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తీరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఆయనను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. జ్ఞానేశ్ కుమార్ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ఎన్నికల ప్రక్రియలో అక్రమాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఓటర్ల జాబితాలు, ఎన్నికల నిర్వహణపై వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగినప్పుడే ప్రజాస్వామ్యంపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. అనంతరం జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లేదళ్ల సంపత్, ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్




చైర్మన్, గొర్రెకుంట మాజీ ఎంపీటీసీ, పోలెపాక సుమన్, ప్రచార కార్యదర్శి జన్ను నరసయ్య, 15వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి ఎలగొండ ప్రవీణ్, డివిజన్ ఉపాధ్యక్షుడు చిన్ని ఆనందం, మాజీ వార్డు సభ్యుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.